క్లుప్తంగా

ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి

డిచ్‌పల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని చేరుకునేందుకు కష్టపడాలని మోటివేషనల్ ట్రైనర్స్ అనీష్, నరహరి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సౌజన్యంతో విద్యార్థులకు ఇన్‌స్పిరేషన్, మోటివేషనల్ ట్రైనింగ్ క్లాస్‌లు నిర్వహించారు. చదువుతో పాటు మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ చంద్రవిఠల్, అధ్యాపకులు ఉన్నారు.

ధర్పల్లి: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం లీడ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్కిల్ ట్రైనర్ అనీష్ మాట్లాడుతూ.. లక్ష్యాన్ని చేరుకోవాలంటే దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సుభాష్‌నగర్: నగరంలోని బీజేపీ కార్యాలయం వద్ద గురువారం పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టసభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకుగాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈసందర్భంగా పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించామన్నారు. జిల్లా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక, గోపిడి స్రవంతిరెడ్డి, ప్రతినిధులు విజయ భారతి, సుమిత్ర, వనిత, నీలిమా, జ్యోతి, గంగామణి, వరలక్ష్మీ, వనిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి..



జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి మండల మహిళా ప్రజాప్రతినిధులు క్షీరాభిషేకం నిర్వహించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారు క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, ఎంపీటీసీలు పద్మ, పోతే రాజు, జమున సిబ్బంది పాల్గొన్నారు .

మతిమరుపు వ్యాధిపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో గురువారం ప్రపంచ మతిమరపు నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మానసిక వైద్యులు విశాల్ మాట్లాడుతూ.. 60 సంవత్సారాలు దాటిన తర్వాత మతిమరుపు అనేది సర్వసాధారణమన్నారు. దీనిని అధిగమించడానికి సమతుల ఆహారం తీసుకోవడంతో పాటు నిద్రలేమి లేకుండా చూసుకోవాలన్నారు. వయోవృద్ధుల కోసం మొబైల్ మెడికేర్ యూనిట్ ప్రారంభించబడినదని దీని ద్వారా గ్రామాల్లో ఉచిత వైద్య సేవలతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తామని రెడ్‌క్రాస్ అధ్యక్షులు బుస్స అంజనేయులు తెలిపారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, శ్రీశైలం, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు

'ఎమర్జెన్సీ కాల్స్‌తో హడల్'

నిజామాబాద్ సిటీ: జిల్లాలో ప్రజలు ఎవరి పనుల్లో వారు ఉండగా గురువారం ఉదయం ఒక్కసారిగా అందరి ఫోన్లు ఎమర్జెన్సీ కాల్స్ పెద్ద శబ్దం చేస్తూ మెసేజ్ రావటం జిల్లా ప్రజలను కొద్దిసేపు కలవరపాటుకు గురిచేసింది. సునామీలు, ఆకస్మిక వరదలు, భూకంపాల సమయాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మెసేజ్‌ను పంపి, పరీక్షించారు. ఈ విషయం తెలియక కొంతమంది భయాందోళనకు గురికాగా, మరి కొందరు షాక్ అయ్యారు. ఇది భారత టెలికమ్యూనికేషన్ విభాగం, సెల్ ప్రసార సంస్థ సిస్టం ద్వారా పంపబడిన నమూనా పరీక్ష సందేశమని కేంద్రం ప్రకటించటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

పదోన్నతుల సమాచారం ఇవ్వాలి

నిజామాబాద్‌అర్బన్: ప్రస్తుతం జరుగుతున్న టీచర్ల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి సమాచారం ఇవ్వాలని ఎస్టీ, ఎస్సీ ఉపాధ్యాయుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం డీఈవో దుర్గాప్రసాద్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఈవో సానుకూలంగా స్పందించి, సోమవారం వరకు వివరాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సంఘ నాయకులు రామచందర్ గైక్వాడ్, భూషణ్, మోతే సాయన్న, సుశీల్ కుమార్, సాయిలు, స్వామి నాయక్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు




అంబేద్కర్ కాలనీలో శ్రీ గణేశ్ మండలి గణనాథుడు



పడకల్‌లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి/నిజామాబాద్ సిటీ/మోపాల్(నిజామాబాద్‌రూరల్): నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం పలు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు ప్రత్యేక పూజలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లో రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నగరంలోని ఈస్ట్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శివపుత్ర గణేశ్ మండలి ఆధ్వర్యంలో ప్రతిరోజు పిల్లలకు భక్తి గీతాలు, స్కిప్పింగ్, సైకిలింగ్, క్విజ్ క్రీడలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం కాలనీవాసులకు, పిల్లలకు లెమన్ స్పూన్ గేమ్ నిర్వహించారు.మోపాల్ మండలం సిర్పూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 26 ఫీట్ల భారీ గణనాథుడిని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా యువకులు నర్సారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ గౌడ్, బండారి నరేష్, శ్రీకాంత్, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, కొమ్ముల శ్రీనివాస్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.







సిద్ధివినాయక గణేశ్ మండలి గణనాథుడు.. కసాబ్‌గల్లీ, శ్రీసూర్యవంశ గణేశ్ మండలి వినాయకుడు




ఈస్ట్ బ్యాంక్ కాలనీలో..



ఈస్ట్ బ్యాంక్ కాలనీవాసులకు ఆటల పోటీలు









నగరంలోని ఆనందనగర్, శాస్త్రి యువజన గణేశ్ మండలి, ఈస్ట్ బ్యాంక్ కాలనీ శివపుత్ర గణేశ్ మండలి గణనాథులు.. పూజలు నిర్వహిస్తున్న సర్పారెడ్డి

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



డిచ్‌పల్లిలో నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘ సభ్యులు



నగరంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..



కోటగల్లి పద్మశాలి సంఘం భవనంలో..

డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్‌నాగారం: స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీకి పద్మశాలి సంఘ ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా పలు మండలాలు, గ్రామాల్లో బాపూజీ విగ్రహం, చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆయన చేసిన పోరాటాలు, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వివిధ మండలాల పద్మశాలీ సంఘ ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాసు

తెయూ(డిచ్‌పల్లి): గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని యూనివర్సిటీల్లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేపట్టిన నిరసన కార్యక్రమానికి గురువారం ఐఎఫ్‌టీయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా దాసు మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 3 సంవత్సరాలు పైబడిన అందరినీ రెగ్యులర్ చేయాలని, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు భూమన్న, శివకుమార్, సురేష్, బికోజీ, సుదీర్, గులాబ్, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాశాలలోని వివిధ మౌలిక వసతులు వినియోగించుకోవాలన్నారు. మంచి విద్యను అభ్యసించి భవిష్యత్‌లో బాగుపడాలన్నారు.

సమాచారం..

నేడు డిచ్‌పల్లిలో ఆరోగ్యమేళా

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో శుక్రవారం ప్రధానమంత్రి ఆయుష్మాన్‌భవ కార్యక్రమం కింద మెగా ఆరోగ్యమేళా నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ సుదర్శనం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో జనరల్ మెడిసిన్, సైకియాట్రీ గైనకాలజీ, పీడియాట్రిషన్, చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్ట్, ఆప్తామాలజీ, 6 రకాల వైద్య నిపుణులు రోగులకు సేవలందిస్తారని తెలిపారు. డిచ్‌పల్లి సీహెచ్‌సీ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఫీజు దీక్ష

నిజామాబాద్‌అర్బన్: నగరంలో శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో ఫీజు దీక్ష నిర్వహించనున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ అన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీక్షకు మేధావులు, విద్యాసంస్థల అధినేతలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు విఘ్నేష్, విశాల్, మహేష్, సందీప్, శివ పాల్గొన్నారు.

'చాత్తాద సంఘం' ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌నాగారం: జిల్లాలో జిల్లా చాత్తాద సంఘం, శ్రీరంగం లక్ష్మమ్మ మెమోరియల్ చారిటెబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తునట్లు ట్రస్ట్ అధ్యక్షుడు ధర్మగడ్డ జయరాజ్ పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని సంఘ భవనంలో గురువారం ఆయన మాట్లాడారు. గతేడాది ఎస్సెస్సీ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన వైష్ణవ విద్యార్థులకు నగదుతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలు ఇస్తామన్నారు. అలాగే వికలాంగులకు 5గురికి రూ. 2వేల చొప్పున ఇస్తామన్నారు. వృద్ధుకు ఐదుగురికి ఒక్కోక్కరికి రూ. 2వేల చొప్పున అందజేస్తామన్నారు. అభ్యర్థులు, అర్హులు ఎవరైనా అక్టోబర్ 10లోపు ఆర్గనైజర్ నరేషకుమార్ ఫోన్ 8008222645 సంప్రదించాలన్నారు. అక్టోబర్ 15న ప్రతిభాపురస్కారాలు అందజేస్తామన్నారు.

సంక్షిప్తం

పీడీఎస్ బియ్యం పట్టివేత

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో అక్రమంగా రవాణా చేస్తున్న 35 క్వింటాళ్ల పీడీఎస్ (రేషన్) బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం సాయంత్రం పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్న ఆటోను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

దర్పల్లి: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం ధర్పల్లిఓ ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు గంగాధర్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

నిజామాబాద్ రూరల్: బాసరలోని మున్నూరుకాపు అన్నసత్రం, వసతిగృహం ఏర్పాటుకు అఖిల భారత మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో విరాళల సేకరణ చేపట్టారు. రూరల్ మండలానికి చెందిన పసుల రాజ్‌కుమార్ సాయిలు, బైరి అశోక్, దొంతుల నడ్పి గంగాధర్ రూ.1,01116 చొప్పున విరాళంగా ఇచ్చారు. బైరి నడిపి భూమయ్య, సురేష్‌లు రూ.51 వేలు విరాళంగా ఇచ్చరని ముధోల్ తాలుకా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రోల్ల రమేష్ పేర్కొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడి రివార్డు విరాళం

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు కాసర్ల నరేష్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన విషమం తెలిసిందే. నరేష్ తనకు రివార్డుగా వచ్చిన రూ.10 వేలను గురువారం తన పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఎంఈవో రామారావు, హెచ్ఎం ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆయనను సన్మానించారు.

రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపిక

నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ నాగారం: ఇటీవల జిల్లాలో నిర్వహించిన 31వ జాతీయ బాలల జిల్లా సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికయ్యారు. ఈసందర్భంగా గురువారం ఎంపికైన విద్యార్థులు తనుశ్రీ, మోక్షితను పాఠశాల కార్యదర్శి అమృతలత అభినందించారు. అలాగే ఎస్‌జీఎఫ్‌కు సంబంధించి నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజయ్‌స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు.

భూమిపూజ కార్యక్రమానికి ఆహ్వానం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): జిల్లా కేంద్రంలో త్వరలో నిర్మించనున్న బంజారా భవనం భూమిపూజ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్సీ కవిత, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను సంఘం నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించారు. అంతకుముందు 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందినందుకు కవితను సన్మానించారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలి

జక్రాన్‌పల్లి: క్రీడాకారులు వివిధ క్రీడల్లో తమ క్రీడాస్ఫూర్తిని చాటాలని డిచ్‌పల్లి సీఐ కృష్ణ సూచించారు. మండలంలోని మునిపల్లి బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం ఆయన క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాపోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరచాలన్నారు. ఎంపీపీ విమల రాజు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ సాయిరెడ్డి, ఉప సర్పంచ్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి



జక్రాన్‌పల్లిలో బతుకమ్మ ఆడుతూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మోపాల్/సిరికొండ/జక్రాన్‌పల్లి/ఖలీల్‌వాడి: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాలోని పలు మండలాల్లో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 11వ రోజు కొనసాగింది. మోపాల్‌లో అంగన్‌వాడీల సమ్మెకు ప్రజాపంథా జిల్లా నాయకులు చంద్రపు సాయాగౌడ్ సంఘీభావం తెలిపారు. నగరంలో అంగన్‌వాడీల సమ్మెకు సీపీఎం జిల్లా కార్యదర్శి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ బాబు మద్దతు తెలిపి, మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యమంపై మంత్రి సత్యవతి రాథోడ్ దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలని, గౌరవ వేతనం రూ.30వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, కార్మిక సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా



సమావేశంలో మాట్లాడుతున్న నగేశ్‌రెడ్డి

సిరికొండ: కాంగ్రెస్ పాలనలోనే పేదలకు తగిన భరోసా లభిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చీమన్‌పల్లి, పందిమడుగు గ్రామాల్లో గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. తొమ్మిదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసిందేమిలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేసింది లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. నాయకులు రవి, శ్రీనివాస్, యాదగిరి, గంగారెడ్డి, భూషణ్‌రెడ్డి, రాంచందర్, రమేష్, సుభాష్, రాంరెడ్డి, ముత్యం పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం



పథకాలను వివరిస్తున్న భూపతిరెడ్డి

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని సికింద్రాపూర్‌లో గురువారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ, పల్లెపల్లెకు భూపతిరెడ్డి కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో మూడు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, చిన్నారెడ్డి, లక్ష్మణ్, వసంత్‌రావు, వినోద్, రామచంద్రారెడ్డి, అరుణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సాంపల్లిలో ఒకరి అదృశ్యం

డిచ్‌పల్లి: సాంపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి రవీందర్ అదృశ్యమైనట్లు ఎస్సై మహేశ్ గురువారం తెలిపారు. నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన రవీందర్ సాంపల్లిలో 8 సంవత్సరాల క్రితం కుటుంబంతో సహా వలస వచ్చాడు. గ్రామంలో హెయిర్‌కటింగ్ దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల 15న ఇంటి నుంచి వెళ్లిన రవీందర్ తిరిగి రాలేదు. చుట్టు పక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. రవీందర్ భార్య గోదావరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పలు తండాల్లో ఎక్సైజ్ దాడులు



ఇందల్వాయి: మండలంలోని కేకే తండా, గుట్టకింది తండా, దేవీతండా, గౌరారం గ్రామాల్లో ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. 8 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. అనంతరం నాటుసారా తయారు చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి తహసీల్దార్ వెంకట్‌రావు ఎదుట బైండోవర్ చేశారు. దాడుల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు, హెడ్ కానిస్టేబుల్ ఫయాజ్, సిబ్బంది మహేశ్, దత్తాద్రి, జగదీశ్, శిరీష పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని తాడెం గ్రామ శివారులోని వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తు తెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. అందులో నుంచి కాపర్ తీగలు, ఆయిల్‌ను చోరీ చేశారు. దొంగిలించారు. గురువారం గమనించిన రైతులు పోలీసులు, విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలాన్ని ఏఈ శ్రీనివాస్, ఎస్సై ఎల్ రాము, సబ్ ఇంజినీర్ సంతోష్, లైన్‌మన్ వీర్‌సింగ్ సందర్శించి వివరాలు సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. రూ.40వేల నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	56,240	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	35	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	25	50
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	18	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	35	60
పాలకూర	70	90	కరివేపాకు	40	60
మెంతికూర	60	85	చామగడ్డ	30	50
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	25	50			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.10,1.20,7.30, 10.40
మార్క్ ఆంటోని(తెలుగు)-4.30

స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30

స్క్రీన్-3 వారెవ్వా జతగాళ్లు (తెలుగు)-10.20
7/జీ బృందావన కాలనీ(తెలుగు)-1.20,7.30
జవాన్(హిందీ)- 4.30
మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -4.00
మార్క్ ఆంటోని(తెలుగు)-7.10

స్క్రీన్-3 మట్టికథ(తెలుగు)-2.00
ది నన్-2(ఇంగ్లీష్)- 4.10
ఖుషి(తెలుగు)- 6.45
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-1.25
అష్టదిగ్బంధనం(తెలుగు)-4.35
టీటర్(తెలుగు)-7.30

దేవి 7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00
మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15

నటరాజ్ జవాన్(హిందీ)

లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

విజయ్ జవాన్(తెలుగు)